ఎలగందల్ టైమ్స్
కరీంనగర్ | పెద్దపల్లి
రాజన్న సిరిసిల్ల | జగిత్యాల
ప్రతి అక్షరం.. ప్రజల కోసం..
సంపుటి : 01
సంచిక : 252

# లోక్‌సభ బరిలో..

# కేటీఆర్

## మల్కాజిగిరి నుంచి పోటీ



మంతనాల్లో బీఆర్ఎస్ ముఖ్య నేతలు

ఢిల్లీలో సత్తా చాటే దిశగా వ్యూహం



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నా రని ప్రచారం జరుగుతోంది. హైదరా బాద్ పరిసరాల్లోని మల్కాజిగిరి లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసే అవకా శం ఉందని తెలుస్తోంది. రాష్ట్రం ఏర్పడి న తర్వాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి తొమ్మిదేళ్ళ పాటు అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీ ఈసారి అనూహ్యంగా ఓటమి పాలై పాలనా పగ్గాలు కాంగ్రెస్‌పార్టీకి అప్పగిం చింది. కొత్త ప్రభుత్వం కొలువు దీరిన వెనువెంటనే లోక్‌సభ ఎన్నికలు సమీపి స్తుండటంతో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీతో పాటు ఉనికిని చాటుకునే క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కూడా అప్రమ త్తమైంది. గతంలో సా ధించిన సీట్ల కంటే అధికంగా దక్కిం చుకోవ డం ద్వారా ఇటు రాష్ట్రంలోనూ.. అటు ఢిల్లీలోనూ సత్తాను చాటుకోవా లనే లక్ష్యంతో బీఆర్ఎస్ ముఖ్య నాయ కత్వం ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పోటీ చేసే దిశగా సన్నాహాలు జరుగుతున్నాయని చెబుతున్నారు.

### అసెంబ్లీలో హరీష్.. లోక్‌సభలో కేటీఆర్...

బీఆర్ఎస్ పార్టీకి రెండు కళ్ళుగా నిలిచిన కేటీఆర్, హరీష్‌రావు ఇద్దరూ ఇప్పుడు అసెంబ్లీకే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకరు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా.. మరొకరు పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పక్షాన గళం వినిపించడం ద్వారా ప్రజల్లో పాగొ ట్టుకున్న పరపతిని తిరిగి సంపాదించవచ్చన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినాయకత్వం ఉందని ప్రచారం జరుగుతోంది. విద్యావం తుడు, పలు భాషల్లో అనర్గళంగా, సమయ స్ఫూర్తితో స్పందించే స్వభావం ఉన్న కేటీఆర్ ఎంపీగా జాతీయ రాజకీయాల్లో సునాయా సంగా రాణించగలరన్న విశ్వాసాన్ని పార్టీ వర్గా లు వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డక ముందు కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన విధంగా కేటీఆర్ కూడా తన ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొంద వచ్చని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున కొంత కాలం ఆ పార్టీ పాలన పనితీరును ప్రజలు పరిశీలించేందుకు గడువును ఇచ్చిన తర్వాత రంగంలోకి దిగాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. పార్టీ అధినేతగా కేసీఆర్.. అసెంబ్లీ నుంచి హరీష్‌రావు, లోక్‌సభ నుంచి కేటీఆర్ వ్యవహారాలను చక్కబెడితే రానున్న కాలంలో పార్టీ పూర్వ వైభవం అందుకోవడం ఖాయమని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

2



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షిని ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాల యంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.




6

ప్రజా పాలన దరఖాస్తులను ఈనెల 17లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుపై దిశానిర్దేశనం చేశారు.



ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, వాహనదారులకు మెరుగైన సేవలందించేందుకు హైదరాబాద్, ఎల్.బీ. నగర్ లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారితో శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు సీపీ అభిషేక్ మొహంతి తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది ప్రాథమిక విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించామన్నారు.

# లోక్‌సభ బరిలో కేటీఆర్

- మల్కాజిగిరి నుంచి పోటీ
- మంతనాల్లో బీఆర్ఎస్ ముఖ్య నేతలు
- ఢిల్లీలో సత్తా చాటే దిశగా వ్యూహం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్ పరిసరాల్లోని మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి తొమ్మిదేళ్ళ పాటు అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీ ఈసారి అనూహ్యంగా ఓటమిపాలై పాలనా పగ్గాలు కాంగ్రెస్‌పార్టీకి అప్పగించింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెనువెంటనే లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీతో పాటు ఉనికిని చాటుకునే క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కూడా అప్రమత్తమైంది. గతంలో సాధించిన సీట్ల కంటే అధికంగా దక్కించుకోవడం ద్వారా ఇటు రాష్ట్రంలోనూ.. అటు ఢిల్లీలోనూ సత్తాను చాటుకోవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ముఖ్య నాయకత్వం ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పోటీ చేసే దిశగా సన్నాహాలు జరుగుతున్నాయని చెబుతున్నారు.

**అసెంబ్లీలో హరీష్.. లోక్‌సభలో కేటీఆర్...**
బీఆర్ఎస్ పార్టీకి రెండు కళ్ళుగా నిలిచిన కేటీఆర్, హరీష్‌రావు ఇద్దరూ ఇప్పుడు అసెంబ్లీకే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకరు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా.. మరొకరు పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పక్షాన గళం వినిపించడం ద్వారా ప్రజల్లో పోగొట్టుకున్న పరపతిని తిరిగి సంపాదించవచ్చన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినాయకత్వం ఉందని ప్రచారం జరుగుతోంది. విద్యావంతుడు, పలు భాషల్లో అనర్గళంగా, సమయస్ఫూర్తితో స్పందించే స్వభావం ఉన్న కేటీఆర్ ఎంపీగా జాతీయ రాజకీయాల్లో



సునాయాసంగా రాణించగలరన్న విశ్వాసాన్ని పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన విధంగా కేటీఆర్ కూడా తన ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున కొంతకాలం ఆ పార్టీ పాలన పనితీరును ప్రజలు పరిశీలించేందుకు గడువును ఇచ్చిన తర్వాత రంగంలోకి దిగాలని బీఆర్ఎస్ నేత లు భావిస్తున్నారు. పార్టీ అధినేతగా కేసీఆర్.. అసెంబ్లీ నుంచి హరీష్‌రావు, లోక్‌సభ నుంచి కేటీఆర్ వ్యవహారాలను చక్కబెడితే రానున్న కాలంలో పార్టీ పూర్వ వైభవం అందుకోవడం ఖాయమని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

**ఏడు స్థానాలు బీఆర్ఎస్‌వే...**
నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2008లో మల్కాజిగిరి లోక్‌సభ ని యోజకవర్గం ఏర్పడింది. అత్యధిక ఓటర్లు కలిగి ఉన్న ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే సత్తా చాటుకున్నది. ఈ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్‌బీ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో 31, 50, 303 ఓట్లు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా మల్కాజిగిరి స్థానానికి పేరున్నది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు స్థానాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించడం గమనార్హం. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు స్థానాలు కాంగ్రెస్ పార్టీ దక్కించుకోగా.. ఈసారి మాత్రం మొత్తం స్థానాలు గులాబీ ఖాతాలోనే పడ్డాయి. ఈ కారణంగానే కేటీఆర్ ఇక్కడ నుంచిపోటీ చేయడం ద్వారా సునాయాసంగా విజయం సాధిస్తారని అంచనా వేస్తున్నారు. ఐటీ మంత్రిగా యువతపై తనదైన ముద్రను వేయగలిగిన కేటీఆర్‌కు హైదరాబాద్ పరిసరాల్లో యువ నేతగా సానుకూల స్పందన లభిస్తోంది. యువతరంఅయన నాయకత్వం పట్ల మొగ్గు చూపుతున్నట్లు పలు సర్వేల్లోనూ తేలింది. ఈనేపథ్యంలోనే కేటీఆర్ మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు సమాలోచనలు జరుపుతున్నారని ప్రచారం జరుగుతోంది.

**2019లో రేవంత్ మెజారిటీ స్వల్పమే...**
గత లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన రేవంత్ రెడ్డి మెజారిటీ స్వల్పమే కావడం గమనార్హం. 6, 03, 748 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి రాగా.. 5, 92, 829 ఓట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. కేవలం 10 వేల ఓట్ల మెజారిటీతోనే రేవంత్‌రెడ్డి బయటపడ్డారు. మూడు అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఉన్నా కూడా స్వల్ప మెజారిటీతో కాంగ్రెస్ గట్టెక్కిన నేపథ్యంలోఈసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అండతో విజయం సాధించడం సునాయాసమని లెక్కలు వేస్తున్నారు. 2009లో కాంగ్రెస్ నుంచి సర్వే సత్యనారాయణ ఇక్కడ నుంచి గెలుపొందగా.. 2014లో టీడీపీ నుంచి మల్లారెడ్డి గెలుపొంది ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018లో కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి గెలుపొందా రు. దీంతో ఈసారి తమకే విజయావకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్‌ను ఇక్కడ నుంచి పోటీ చేయించాలని ఇప్పటికే సూచనలు చేశారని తెలుస్తోంది.



## గడపగడపకూ రామయ్య అక్షింతలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరపాలక సంస్థ 10వ డివిజన్‌లో కాసర్ల ఆనంద్ లక్ష్మి ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకూ పంపిణీ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు, స్థానిక దేవాలయాల కమిటీల ప్రతినిధులు, బీజేపీ నాయకులు, యూత్ సభ్యులు, డివిజన్ ప్రజల ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ నామస్మరణతో, మంగళ వాయిద్యాలతో ప్రతీ ఇంటింటి వెళ్లి అక్షింతలు అందించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల వేణు, అరిచర్ల రాజు, రాజమల్లయ్య, సంపత్, శ్రీనివాస్, ఇళయరాజా, హనుమాన్లు, లింగారెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** పచ్చునూర్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్టడీ మెటీరియల్స్ ఆంగ్ల ఉపాధ్యాయుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి మెటీరియల్స్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మధుకర్ మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి 23 సంవత్సరాలుగా విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్టడీ మెటీరియల్స్ స్వయంగా కొనుగోలు చేసి అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి, ఏ.సుజాత, వి.కాత్యాయని, ఎన్.దేవ లక్ష్మి, లిల్లీ సరోజన, కే.రవీందర్, విజయ కుమారి, రామచంద్రం, శ్రీనివాస్ రెడ్డి, వెంకటలక్ష్మి, లక్ష్మీనారాయణ, సత్యం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కోహెడ, ఎలగందల్ టైమ్స్:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రామాలయం టెంపుల్ ఆవరణలో మండల పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎంపీపీ కీర్తి సురేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. పద్మశాలీలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోరింటాల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, పాము సత్తయ్య, పద్మశాలి సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

# రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడంతో అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారని, వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జమ్మికుంట జోన్ కమిటీ సమావేశం కామ్రేడ్ కొప్పుల శంకర్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై నిత్యం పార్టీ కార్యకర్తలు శ్రేణులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మీసేవ కేంద్రాల్లో ప్రజల నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని కోరారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ నెల రోజులు గడుస్తున్నా రైతుబంధు డబ్బులు రైతులు అకౌంట్లో పడడం లేదని అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలు పేరుకుపోయినప్పటికీ అవి పరిష్కరించకుండా రాజకీయాలు చేస్తున్నారని ప్రజాసమస్యలు పరిష్కరించాల్సినటువంటి కౌన్సిలర్లు వారం రోజుల నుండి రిసార్ట్ లలో తిరుగుతూ క్యాంపు రాజకీయాల్లో ఉన్నారని ఇది ప్రజాస్వామ్యానికి మంచి పరిణామం కాదన్నారు .వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ క్యాంపు రాజకీయాలకు తీరదించాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, సభ్యులు బాషీర్ సంపత్ రావు, చెల్పూర్ రాములు దండిగారి సతీష్ పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

- నగర మేయర్ సునీల్ రావు
- 33వ డివిజన్‌లో పర్యటన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారెంటీలకు ప్రజలు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపునిచ్చారు. కరీంనగర్ లో శుక్రవారం 33వ డివిజన్ భగత్ నగర్ పోలీస్ క్వాటర్స్ ప్రజా పాలన దరఖాస్తుల కేంద్రాన్ని సందర్శించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ కు చెందిన పలువురు మహిళలకు ప్రజా పాలన ఫారాలను అందజేసి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు పూరించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించారు. అనంతరం ప్రజా పాలన కేంద్రం వద్దకు వచ్చిన మహిళలు పోలీస్ క్వాటర్స్ లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యతోపాటు పలు



సమస్యలను తెలిపారు. దీంతో మేయర్ స్పందించి విద్యుత్ శాఖ ఏఈకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా 60 డివిజన్లలో 67 వేలకు పైగా దరఖాస్తు వచ్చాయని, ప్రజా పాలన పూర్తయ్యే లోగా దాదాపు 90 వేలకు పైగా రావచ్చని అంచనా వేశారు.

**మధ్యాహ్న భోజనం పరిశీలన**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన విద్యాభ్యాసంతో కావల్సిన వసతి సౌకర్యాలు గత ప్రభుత్వం కల్పించిందని మేయర్ అన్నారు. పోలీస్ క్వాటర్స్ ప్రభుత్వ పాఠశాలను మేయర్ సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ నుండి ప్రత్యేక నిధులు కేటాయించి.. ఆధునికీకరణ పనులు చేసి పాఠశాల రూపురేఖలు మార్చామన్నారు.

**నిరుపేద మహిళకు బియ్యం..**

భగత్ నగర్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఓ నిరుపేద మహిళకు మేయర్ యాదగిరి సునీల్ రావు తన చేతుల మీదుగా బియ్యం, నగదును అందించారు. కొంత కాలంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ... నిరుపేదలను ఆదుకుంటున్న అలయన్స్ క్లబ్ ఆఫ్ భగత్ నగర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఆర్థిక సాయం, బియ్యంను మేయర్ పంపిణీ చేశారు.



## గోపాల్‌రావుపేటను మండలంగా ఏర్పాటు చేయాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** గోపాల్‌రావుపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అలువాల విష్ణు మాట్లాడుతూ రాముడుగు మండలంలోని గోపాల్ రావుపేట గ్రామం చుట్టుపక్కల 6 మండలాల పరిధిలోని సుమారు 40 గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉందని, గోపాలరావుపేట గ్రామం వర్తక వ్యాపార వాణిజ్య విద్యా కేంద్రంగా గోపాల్‌రావుపేట గ్రామం 25 సంవత్సరాల నుండి కొనసాగుతోందన్నారు. గ్రామంలో సుశీలమైనటువంటి అన్ని వసతులతో కూడిన వ్యవసాయ మార్కెట్ యార్డు 24 గంటల ప్రసూతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ పశు వైద్యశాల పశేంద్రంతోపాటు ఒక కార్పొరేట్ హాస్పిటల్ మూడు వాణిజ్య బ్యాంకులు రెండు పెట్రోల్ బంకులతో పాటు సెంట్రల్ లైటింగ్ తో కూడినటువంటి సు విశాలమైన గోపాలరావుపేట చౌరస్తా కూడలి వర్తక వాణిజ్యపరంగా జిల్లా స్థాయిలో లభించే అన్ని రకాల సామాగ్రి కి నిలయంగా ఉందని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కూడా అసెంబ్లీలో కోరారని తెలిపారు. 40 సంవత్సరాల కల కలగానే మిగిలిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొలిపాక కమలాకర్, అరే వినోద్, కొలిపాక నాగరాజు, కొల్లూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన విద్యా విధానం రద్దు చేయాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** బీజేపీ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని, దేశంలో విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకారణ, కాషాయికరణకు కుట్ర చేస్తున్న బీజేపీని తిరస్కరించి దేశాన్ని రక్షించుకోవాలని, బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం రద్దుకు ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాలు, 16 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి తెలిపారు. స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో చలో పార్లమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ఒక లోపాల పుట్ట అని, కొత్త విధానాల పేరుతో పాత సాంస్కృతిక స్వస్తి పలుకుతున్నారని అన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు. జనవరి 12న జరిగే చలో పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్,జిల్లా కార్యవర్గ సభ్యుడు నునవత్ శ్రీనివాస్ నాయక్, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి,శ్రీకాంత్, అదపా సాయి కృష్ణ, బొల్లి సాయి, వినయ్ రెడ్డి,రాహుల్ నాని, అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాపరుల ప్రత్యేక పూజలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో అయ్యప్పదీక్షాపరులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు నగరంలోని పాత బజార్ చిన్న హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు సంవత్సరాలుగా దేవాలయంలో అయ్యప్ప స్వాములకు 42 రోజులపాటు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు దాతలైన అనంతుల పురుషోత్తం, నలుమాచి విజయ్ దంపతులను శాలువాలతో సత్కరించారు. అనంతరం కఠోర దీక్షల్లో ఉన్న పలువురు దీక్షాపరులను సన్మానించారు. నవంబర్ 25 నుంచి జనవరి 5 వరకు అన్నదానం కార్యక్రమం చేపట్టనున్నారు. తదనంతరం స్వాములకు



అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవసమితి వ్యవస్థాపకులు అనంతుల పురుషోత్తం గురుస్వామి నలుమాచువిజయ్ తోపాటు కార్పొరేటర్లు వంగల పవన్-శ్రీదేవి, గుగ్గిల రమేష్, కోల సంపత్, వాసు గురుస్వామి, శీను, శ్రీనివాస్ వర్మ, ధనుంజయ్, బిర్ల శ్రీనివాస్, పోకల శ్రీనివాస్, మహేష్, జిల్లా రంజిత్, తోడుపునూరి రాకేష్, రంజిత్, అయ్యప్ప దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పోస్టర్‌కు నల్లరంగు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హౌసింగ్ బోర్డు కాలనీలో బీజేపీ పోస్టర్‌కు నల్లరంగు పూసిన ఘటన కలకలం రేపుతోంది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఎంపీ బండి సంజయ్ పోస్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు పెయింట్ వేశారు. కాలనీ బీజేపీ నాయకుడు తోట సాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ త్రీటౌన్ సీఐకి ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారు.

## కరీంనగర్ కార్పొరేషన్‌కు

# వాటర్+ హోదా

**రాష్ట్రంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం: మేయర్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దేశంలో వాటర్ + స్టేటస్ ఉన్న 8 నగర పాలక సంస్థలు ఉండగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ నగరపాలక సంస్థకు వాటర్ + హోదా దగ్గడం చాలా గర్వకారణమని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ సంస్థ ద్వారా కరీంనగర్ నగరపాలక సంస్థకు వాటర్ హోదాను ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రధానంగా నగరపాలక సంస్థ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెట్‌వర్క్ ద్వారా నగరంలోని మురుగు నీటిని ఎస్టీపీ (సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) మురుగు నీటి శుద్ధీకరణ కేంద్రంలో శుద్ధిచేసి వాటిని నగరంలో వివిధ అభివృద్ధి నిర్మాణాలకు, నగరంలో నాటిన మొక్కలు, నర్సరీల పెంపునకు వినియోగించడం, నగర ప్రజలకు స్మార్ట్ టాయిలెట్ నిర్మించి.. పరిశుభ్రంగా చూడటంతో కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ నగరానికి హోదాను కట్టబెట్టిందని మేయర్ తెలిపారు. ఇందులో కరీంనగర్ నగరపాలక సంస్థ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండటం చాలా గర్వకారణం అని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ జనాభాకు అనుగుణంగా ప్రజా మరుగుదొడ్లను నిర్మాణం చేసి వాటి నిర్వహణ చేయడంతో పాటు వాటిని పరిశుభ్రంగా ఉంచడం, నగరం 3 సంవత్సరాలకు ఒక సారి సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేస్కునేలా ప్రజలను అవగాహన పరిచి వాటిని 14420 హెల్ప్ లైన్ సమాచారం ద్వారా సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేయడం, 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెట్ వర్కు ద్వారా మురుగు నీటిని ఎస్టీపీకి తరలించి ట్రీట్ చేయడం, శుభ్రం చేసిన వాటర్‌ను పూర్తి స్థాయిలో వినియోగించడం ద్వారా మన కరీంనగర్ నగరపాలక సంస్థకు ఇంత మంచి వాటర్ + హోదా దక్కించని తెలిపారు. ఈ హోదా దక్కడం పై మా పాలకవర్గం హర్షం వ్యక్తం చేస్తుందని.. నగర ప్రజల పూర్తి సహకారంతోనే నగరానికి హోదా దక్కిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంత మంచి హోదా కల్పించినందుకు నగర ప్రజలకు పాలకవర్గ పక్షాణ ప్రత్యేక ధన్యవాదాలు మేయర్ తెలిపారు.

## డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** పాఠశాలల్లో డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో డీఈవో, ఎంఈఓ విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా కృషి చేయాలని అన్నారు. ప్రతినెలా మూడో శనివారం జరిగే ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశంలో ప్రగతి తక్కువ ఉన్న పిల్లలపై వ్యక్తిగతంగా శ్రద్ధ చూపెట్టాలని అన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు అందరినీ సమావేశానికి ఆహ్వానించాలని సమావేశంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన చేయాలని అన్నారు. బుధవారం బోధన అనే కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలని పిల్లల నమోదు తక్కువగా ఉన్న పాఠశాలల నమోదు పెంచాలని, రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని తెలిపినారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సి హెచ్ జనార్ధన రావు,మండల విద్యాధికారులు, క్వాలిటీ కోఆర్డినేటర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభకు రావాలని ఆహ్వానం



**రామగుండం, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతగా ఈనెల 7న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు రావాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను ఆహ్వానించారు. శాలువాతో సన్మానించి బొకే అందజేసి ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి పిడుగు కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడు నారాయణరెడ్డి, నాయకులు దేవిలక్ష్మి నరసయ్య, బిందం రాజిరెడ్డి, అనుముల కళావతి, పర్సస్వాతి, ఠాకూర్ లలితాదేవి, ఒల్లాల మల్లేష్, కుసుమ వెంకటేష్, రౌతు సందీప్, మామిడాల శంకర్, రమేష్ పాల్గొన్నారు.

# ముదిరాజుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం..



**జడ్పీ ఫ్లోర్ లీడర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్**

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** ముదిరాజులు, మత్స్య కార్మికుల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జడ్పీ ఫ్లోర్ లీడర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో కరీంనగర్ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముదిరాజులకు ఒరిగిందేమీ లేదన్నారు. 9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకుగానే గుర్తించి, రాజకీయ అవసరాల కోసం వాడుకుందన్నారు. ముదిరాజులను బిసి-డి నుండి ఏ గ్రూపుకు మార్చే జీవోను అమలు చేయలేకపోయిందన్నారు. ముదిరాజులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా, నామినేట్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించకుండా ముదిరాజుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసిందన్నారు. అసెంబ్లీ ఎన్నిక ముందు కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని, ముదిరాజులను బిసి డి నుండి ఏ గ్రూపుకు మార్చుతామని మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షనీయమన్నారు. ఆ ప్రకటనకు అనుగుణంగానే తెలంగాణలోని ముదిరాజు సామాజిక వర్గం 70 శాతం వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచిందన్నారు. అధికారంలోకి రాగానే కొత్త జిల్లాలలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడహక్ కమిటీలను ఏర్పాటు చేయడం, తద్వారా రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఎన్నికల వైపు అడుగేయడం ముదిరాజుల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బీసీ సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్ ముదిరాజుల సంక్షేమం కొరకు, మత్స్యకార సంఘాల సంఘాల అభివృద్ధి కొరకు రాష్ట్ర స్థాయిలో వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. ముదిరాజుల మనుగడ సమగ్ర అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందనే విశ్వసం కనబరుస్తున్నారన్నారు. రాబోయే కాలంలో సమస్యల సాధనకు సంఘాలన్నింటినీ ఏకతాటిపై తెచ్చి సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు తగిన కార్యాచరణతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ పత్రిక సమావేశంలో బొమ్మరవేణి తిరుపతి ఎంపీటీసీ సభ్యులు, భాషవేని శ్రీనివాస్, పూరం రాజేశం, నీర్ల సతీష్, అట్ల అనిల్, బుస్సా భీమన్న, నెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్ చేసిన అనంతరం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజొద్దిన్ మాట్లాడుతూ జీవన్ రెడ్డి 45 ఏళ్ల రాజకీయ జీవితం అందరికీ ఆదర్శమని.. వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ప్రజలకు వారి సేవలు ఎంతగానో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిహాల్ అహ్మద్, పొరండ్ల రమేష్, షేక్ శేహెన్ష, షబానా మహమ్మద్, ఊరడి లత, వంగల విద్యా సాగర్, అష్రఫ్, మహమ్మద్ భారీ, బషీర్, మాసుం భాయ్, మహాలక్ష్మి, జమీల్, ఆంజనేయులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాలకు సహకారం అందిస్తాం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ మెడికల్ కళాశాల, ఆసుపత్రికి అవసరమైన సహకారాన్ని ప్రాధాన్యత ప్రాతిపాదికన అందజేస్తానని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం కరీంనగర్ మెడికల్ కాలేజీని కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వైద్య కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లక్ష్మీ నారాయణ మెడికల్ కళాశాల భవనం, పరికరాలు, మౌలిక సదుపాయాలు మరియు అధ్యాపకుల స్థితిని వివరించారు. ఎంబీబీఎస్ 1వ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. కలెక్టర్ కు కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు శాలువా కప్పి సత్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల మరియు ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రాధాన్యత ప్రాతిపదికన అందజేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంతన్, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ లలితా దేవి ఆర్ ఎం ఓ డాక్టర్ నవీన మరియు డివై సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయ్ ఆదిత్య, అధ్యాపకులు మరియు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కౌశిక్ రెడ్డి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కలెక్టర్ పమేలా సత్పతిని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలిశారు. ఇటీవల జరిగిన పరిమాణాలలో భాగంగా ఎక్స్ అఫీషియో మెంబర్ గా సభ్యత్వ ఆర్డర్ కాపీని ఆయన అందుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీపై మరోసారి విజయకేతనం ఎగరవేస్తామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 25వ తేదీన బల నిరూపణకు కలెక్టర్ తేదీని ప్రకటించారని.. తాము బలనిరుపణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అవిశ్వాస తీర్మానానికి అందరు సభ్యులు హాజరుకావాలని అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితోపాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ ఆక్సిడెంట్

**గంగాధర, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో అగ్నిప్రమాదం సంభవించింది. మండలంలోని ఒద్యారం గ్రామంలోని ఓ హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో అకస్మాత్తుగా మంటలు చెరరేగాయి. దీంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పెట్రోల్ బంక్ కావడంతో సమీపంలో ఎలాంటి గృహాలు లేకపోవడంతో పెను ప్రమాధం తప్పింది. ఇప్పుడు ఈ విడీయోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి.








# 17లోగా దరఖాస్తుల ఎంట్రీ పూర్తి కావాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రజా పాలన దరఖాస్తులను ఈనెల 17లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేకాధికారులకు ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుపై దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేది వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా తీసుకున్న దరఖాస్తులను ఉదయం, మధ్యాహ్నం 2 షిఫ్టులుగా ఆన్ లైన్ లో నమోదు చేయడానికి జిల్లాలో అన్ని మండలాల వారిగా బృందాలను నియమించినట్లు తెలిపారు. వారు ఉదయం నుండి రాత్రి వరకు ప్రతీ ఆపరేటర్ 750 దరఖాస్తుల చొప్పున డేటా ఎంట్రీ చేయాలని, ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ఈనెల 17లోగా పూర్తి కావాలని, దరఖాస్తుల ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతీ ఫారం ఆన్‌లైన్ ఎంట్రీ కావాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రజాపాలన కార్యక్రమం బాగా జరుగుతోందని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీఓలు మహేశ్వర్, రాజు, ప్రత్యేకాధికారులు, టీం లీడర్లు పాల్గొన్నారు.

# కరాటే.. ఆత్మరక్షణ క్రీడ

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరాటే క్రీడ చాలా పురాతనమైనదని, ఆత్మరక్షణ క్రీడగా ఖ్యాతి గడించడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న క్రీడగా చాలా మంది అభివర్ణిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరాటే క్రీడలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని, ప్రత్యేకంగా ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెంపొందించే విధానాలను తెలుసుకోవచ్చని చెప్పారు. కరాటేలో చాలా రకాలుగా విభజన ఉంటుందని, వాటికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని గుర్తుచేశారు. స్త్రీలు విధిగా కరాటే నేర్చుకోవడమే కాకుండా వాటిలోని విభాగాలను తెలుసుకొని పట్టు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగాలని తెలిపారు. ప్రపంచంలో చాలా మంది కరాటేను ఇష్టపడతారని మరియు ఆ రంగంలో రాణించడానికై ప్రత్యేక శిక్షణ తీసుకుంటారని అభివర్ణించారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరిక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పాఠశాలలో నిర్వహింపబడిన 2వ దశ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులను ప్రధానం చేయడం జరిగినదని మరియు వారికి త్వరలో 3వ దశ శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు. 30 మంది విద్యార్థులకు ఎల్లో బెల్ట్స్, 25 మంది విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్స్, 15 మంది విద్యార్థులకు గ్రీన్ బెల్ట్స్, 5 మంది విద్యార్థులకు బ్లూ బెల్ట్స్ మరియు 5 మంది విద్యార్థులు మెరున్ బెల్ట్స్ గెలుచుకున్నారని అభినందించారు. భవిష్యత్ నిర్వహించబోయే మరిన్ని దశలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని నిరూపించి ఉ త్తమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్స్ట్రక్టర్ వసంత్ కుమార్ గారు, ట్రేనర్, వివిధ బ్రాంచిల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయబృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల స్వీకరణ పరిశీలన

కొత్తపల్లి, చొప్పదండి మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. డిసెంబర్ 28 నుండి జనవరి6 వరకు ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తులను ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్ట్ లలో ప్రతిరోజు ఆపరేటర్ 750 డేటాను ఎంట్రీ చేయాలన్నారు.


# డేటా ఎంట్రీ ఏర్పాట్లు పూర్తిచేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీకి ఏర్పాట్లు పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శు క్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు మరియు వివిధ కుటుంబ వివరాల డేటా ఎంట్రీ పై డిటియం, డిపియం, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. దరఖాస్తులను, వాటి వివరాలను వెబ్ సైట్ లో నమోదు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకోసం సిబ్బందికి శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ అనంతరం సిబ్బందిని రెండు బృందాలుగా చేసి రోజుకు రెండు షిఫ్టుల వారీగా నమోదు ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని అన్నారు. తప్పులకు ఆస్కారం లేకుండా డాటా ఎంట్రీ పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సీపీఓ కొమురయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.








ఎలగందల్ టైమ్స్‌లో వార్తల కోసం ఈ నంబర్లలో సంప్రదించగలరు : 97054 44375, 93982 24202

EDITOR,PRINTER, PUBLISHER AND OWNED BY VONTELA KRISHNA, PRINTED AT M/S SAI VEERANJANEYA PRINTERS HNO.8-1-109,KATTARAMPUR,TOWN, MANDAL AND DIST KARIMNAGAR-505001.TELANGANA STATE. PUBLISHED AT HNO.5-6-416/1,KAPUWADA,MARUTHINAGAR, KARIMNAGAR-505001.TELANGANA STATE. EDITOR: VONTELA KRISHNA.9849731222, EMAIL I'D:KRISHNA.VONTELA@GMAIL.COM